నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,10 ఆగస్టు 2024

పామాయిల్ రైతుల కోసం దిగుమతి సుంకాలు తిరిగి విధించాలి

- కేంద్ర వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వాల్‌ను కోరిన ఎంపీ మహేష్

న్యూఢిల్లీ / ఏలూరు,మేజర్‌న్యూస్: పామాయిల్ రైతుల ప్రయోజనాలు కాపాడటానికీ, పామాయిల్ రైతులకు సరియైన గిట్టుబాటు ధర లభించాలంటే ఆయిల్ ఫామ్ పై దిగుమతి సుంకాలను తిరిగి విధిం చటం గురించి నేడు న్యూఢిల్లీలోని వాణిజ్య భవన్‌లో వాణిజ్య కార్యదర్శి సునీల్ భర్త్వాల్ ను ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ కోరారు.అందుకు సువీల్ బర్త్వాల్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ఉత్తమ సర్పంచ్‌గా అవార్డు అందుకున్న చిర్రి జగదాంబ

జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్: జీలుగుమిల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ చిర్రి జగదాంబకు ఉత్తమ సర్పంచ్ అవార్డును ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని కేఆర్ పురం ఐటీడీఏ లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతులు మీదుగా అందు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ ప్రతి సర్పంచ్ ఉత్తమ సేవలను అందించి గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. సర్పంచ్ చిర్రి జగదంబకు అవార్డు రావడంతోపంచాయతీలోని పలువురు అభినందనలు తెలిపారు.

ప్రధాని నరేంద్ర మోడీతో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భేటీ

- పోలవరం,కొల్లేరు,పామాయిల్ రైతుల సమస్యలపై వినతి

న్యూఢిల్లీ/ఏలూరు సూర్యబ్యూరో :

ఏలూరు పార్లమెంటు సభ్యులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుక్రవారం ఢిల్లీలోని పార్లమెంట్ భవన్ లోని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రధానిని కలిసి వారికి పుష్పగుచ్చం, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమను అందించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, పోలవరంనిర్వాసితులసమస్యలను,కొల్లేరు,పామాయిల్ రైతుల సమస్యలను ఎంపి ప్రధాన మంత్రికి వివరించారు. సమస్యలను సావధానంగా విన్న ప్రధాని, ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ మహేష్ కుమార్‌కు హామీ ఇచ్చారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యల పరిష్కారానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఏలూరు నియోజకవర్గ ప్రజల్లో ప్రధాని సానుకూలస్పందన ఆశలు, ఆశావాదాన్ని నింపింది, వారు చెప్పిన అన్ని విషయాలను సావధానంగా విని,సానుకూలంగా స్పందించినందుకు ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని

ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఏలూరు నియోజకవర్గంలో అర్థవంతమైన మార్పు, అభివృద్ధి కోసం ఎంపీ మహేశ్ కుమార్ చేస్తున్న కృషిలో ఈ సమావేశం కీలకమైలురాయి. రానున్న రోజుల్లో స్పష్టమైన ఫలితాలు వస్తాయని ఏలూరు ప్రజలు ఎదురు చూస్తున్నారు.

మాజీ ఉప ముఖ్యమంత్రి,పార్టీ జిల్లా అధ్యక్షులు ఆళ్లనాని వైసీపీకి ప్రత్యక్ష రాజకీయాలకు గుడ్ బై

ఏలూరు,సూర్యబ్యూరో: మాజీ డిప్యూటీ సీఎం,నాటి ఆరోగ్య శాఖ మంత్రి, ఏలూరు మాజీ శాసనసభ్యులు, ఏలూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్(నాని) వైయస్సార్సీపీకి రాజీనామా చేస్తున్నట్టు, అదేవిధంగా ప్రత్యక్ష రాజకీయాలకు గుడ్ బై చెబుతున్నట్టు సంచలన ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో తన వ్యక్తిగత కారణాలతో వైసీపీకి, రాజకీయాలకు స్వస్తి చెబుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, ఎంపీ మిధున్ రెడ్డికి తన రాజీనామా లేఖను పంపారు. కాగా ఆళ్లనానిగా ప్రసిద్ధి చెందిన ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని, ప్రస్తుతం జిల్లా కేంద్రమైన ఏలూరు నుండి6సార్లుఎన్నికల్లో పోటీ చేశారు.3 సార్లు విజయం సాధించారు.3 సార్లు ఓటమి పాలయ్యారు.ఆళ్లనాని 2004,2009, 2019 ఎన్నికల్లో ఏలూరు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1999,2014,2024 లలో జరిగిన ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు.ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన టిడిపి అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆళ్లనానిపై ఘన విజయం సాధించారు. ఇదిలా ఉండగా దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికి రాష్ట్రంలో ఉన్న ముఖ్య అనుచర గణంలో ఒకరిగా పేరు ఉన్న ఆళ్ల నాని వారి కుటుంబానికి కూడా అత్యంత సన్నిహితులు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాజకీయాల్లో ప్రవేశించిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి, వైఎస్ కుటుంబం సహకారంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వరకు బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్‌కు రాజీనామా చేసి సొంత పార్టీ పెట్టిన తర్వాత వైయస్ జగన్మోహన్‌రెడ్డి వెంట నడిచి, ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలై, ఆ తరువాత మళ్లీ పోటీ చేసిగెలిచారు. అంతేకాకుండా ఏలూరు నుండి 2004,2009 లలో వరుసగా గెలిచిన ఏకైక ఎమ్మెల్యేగా ఆళ్ల నాని ప్రసిద్ధి చెందారు.వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నానికి శాసనమండలి సభ్యులుగా పనిచేసే అవకాశం కూడా ఇచ్చారు.

జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్ర క్యాబినెట్లో ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు కీలకమైన వైద్య, ఆరోగ్యశాఖ మంత్రిత్వ బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలో కరోనా కష్టకాలంలో ప్రతినిత్యం ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో సమావేశమై ప్రజలకు మెరుగైన వైద్య సేవలతో పాటు, కరోనా కట్టడి, సహాయ పునరావాస కార్యక్రమాలు అమలు చేసే బాధ్యతలను కూడా

చేపట్టారు. అంతకుముందు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షులుగా, ఆతర్వాత విడిపోయిన ఏలూరు జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో ఓటమిపాలయ్యాక, సుదీర్ఘంగా ఆలోచించి ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్టు సమాచారం.

దివ్యాంగురాలిపై మానవత్వం చూపిన మంత్రి 'నిమ్మల'

మంగళగిరి/పాలకొల్లు, మేజర్‌న్యూస్: మంగళగిరి టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ప్రజాదర్బార్‌లో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా రెండు కాళ్లు లేని శోభ అనే దివ్యాంగురాలు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో తన రెండు కాళ్లు తొలగించారని,వంద శాతం సదరన్ సర్టిఫికెట్ ఉన్నప్పటికీ గత వైసిపి ప్రభుత్వంలో విద్యుత్ బిల్లు ఎక్కువ వచ్చిందనే ఆంక్షలతో పెన్షన్ తొలగించారంటూ మంత్రి రామానాయుడు వద్ద ఆవేదన వ్యక్తం చేయగాఆయన స్పందించి పెన్షన్ పరిష్కారానికి ముఖ్యమంత్రి కార్యాలయం వారికితెలిపి న్యాయం చేయమని కోరారు. దివ్యాంగురాలు నియోజకవర్గమైన నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ఆయన స్వయంగా ఫోన్ చేసి ఆమె పరిస్థితిని వివరించడం జరిగింది. ఎమ్మెల్యే కూడా వెనువెంటనే స్పందించి ప్రభుత్వ వరంగా మీరు చెయ్యండి. వ్యక్తిగతంగా సాయం అందిస్తానంటూ మంత్రి రామానాయుడు కు తెలిపారు. బాధితురాలు మీతో మాట్లాడతుందని చెప్పి ఫోనును ఆమెకు ఇవ్వగా శోభమ్మ అంటూ ఆప్యాయంగా పలక రించి ప్రభుత్వ పరంగా రామానాయుడు చూస్తారు. నేను వ్యక్తిగతంగా సాయం చేస్తానంటూ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిభరోసాఇచ్చారు. అప్పటికప్పు డు ఆమెకుకొంతఆర్థికసహాయాన్నిమంత్రిరామానాయుడు అందించారు.

మార్టేరులో ఆర్టీసీ కార్గో సర్వీస్ ప్రారంభం

పెనుమంట్ర,మేజర్ న్యూస్ : నరసాపురం ఆర్టీసీ డిపో పరిధిలో స్థానిక కోడేరు రోడ్‌లో గల ఆర్కే కాంప్లెక్స్ నందు ఆర్టీసీ కార్గో సర్వీస్‌లను డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి శుక్రవారం ప్రారంభించారు.మార్టేరు పరిసర ప్రాంతాల ప్రజలు కార్గో కొరియర్ సర్వీసులు, బస్ రిజర్వేషన్ కొరకు సేవలను మార్టేరు లోనే పొందవచ్చని తెలియజేశారు. మార్తేరు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు, మార్టేరు నుండి పాలకొల్లు భీమవరం తణుకు రాజమండ్రి మాత్రమే కాకుండా విజయవాడ గుంటూరు హైదరాబాద్ మద్రాసు బెంగళూరు లాంటి దూర ప్రాంతాలకు కూడా ఆర్టీసీ కార్గో సేవలు కొరియర్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు, స్థానిక కార్గో ఏజెంట్ బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మార్టేరు పరిసర ప్రాంత ప్రజలు కార్గో సేవలనుబస్‌రిజర్వేషన్‌సేవలను వినియోగించుకోవాలన్నారు, ఈ కార్యక్రమానికి పెనుమంట్ర, పెనుగొండ శాఖ మానవతా సభ్యులు కొత్త సత్యనారాయణమూర్తి, కర్రి కృష్ణారెడ్డి, పడాల జగన్నాథ్ రెడ్డి,చిర్లసూర్యనారాయణ రెడ్డి, పడాల రామ చంద్రారెడ్డి, కర్రి నరేందర్ రెడ్డి, చిర్ల శ్రీనివాసరెడ్డి, డాక్టర్‌నల్లిమిల్లి విజయరాజు,షేక్‌మస్తాన్,ఎలమర్తి నరసింహమూర్తి, నరసాపురం డిపో డిఎంఈ శివప్రసాద్ పాల్గొన్నారు.

విద్య ద్వారానే గిరిజనులకు ఉజ్వల భవిష్యత్తు

- గిరిజనుల కోసం ప్రతీనెలా 1న ప్రత్యేక ఫిర్యాదుల పరిష్కార వేదిక
- మేమే మీ వద్దకు వస్తాం.. మీ సమస్యలు వింటాం.. పరిష్కరిస్తాం
- గిరిజనులతో మమేకమై ధింసా నృత్యం చేసిన కలెక్టర్,ఎమ్మెల్యే,జేసి

బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్: విద్య ద్వారానే గిరిజనుల భవిష్యత్తు మారుతుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. బుట్టాయిగూడెం మండలం కోటరామచంద్రాపురంలోని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ వైటిసి సెంటర్లో నిర్వహించినఅంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్, వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి,ఎమ్మల్యే చిర్రి బాలరాజు గిరిజన మహిళలతో ఉత్సాహంగా ధింసా నృత్యంలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఉన్నత విద్యను లక్ష్యంగా చేసుకుని ఐ.ఏ.ఎస్., సాదించానన్నారు. సమస్యలు తెలియజేసేందుకు వ్యయప్రయాసలకోర్చి ఏలూరు వరకు రానవసరం లేదని, గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా మీ ప్రాంతంలోనే ప్రతీ నెల 1వ తేదీన ఒక గిరిజన మండలంలో ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలు నిర్వహిస్తామని,గిరిజనుల భూ సమస్యలు,రైతులు,వివిధ సమస్యల తెలుసుకునేందుకు వివిధ శాఖలకు చెందిన అధికారులందరూ మీ వద్దకు వస్తారని,వాటిని పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్నారు. శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ రానున్న రెండు సంవత్సరాలలో గిరిజన ప్రాంతాలను కనీవినీ ఎరుగనిరీతిలో అభివృద్ధి చేస్తానన్నారు. గిరిజన ప్రాంతాలలో రోడ్లు, త్రాగునీరు, విద్యా, వైద్యం వంటి అన్ని రంగాలలో అభివృద్ధి బాటలు పట్టిస్తానన్నారు. జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు.గిరిజనులు కల్లాకపటం తెలియని, కల్మషం లేని అమాయకులని,వారికికొంత సాయం చేస్తేనే జీవితాంతం గుర్తుంచుకుని గుండెల్లోనిలుపుకుంటారన్నారు.తానూపాడేరులో పిఓగా పనిచేసినప్పుడు తనను వారు ఎంతగానో అభిమానించేవారన్నారు. ఐటిటిఏ పిఓ జీ శ్రీను కుమార్,జంగారెడ్డిగూడెం ఆర్డీవో కే అద్దయ్య,జిల్లా పరిషత్ సీఈఓ కె.సుబ్బారావు, డిపిఓ తూతిక శ్రీనివాసు విశ్వనాధ్, గిరిజన సంక్షేమం డిడి నాయుడు,ఆదివాసి జేఏసీ అధ్యక్షులు ముడియం శ్రీనివాసరావు, సర్పంచ్ బొజ్జియ్య,ఇన్చార్జిడిఎంహెచ్ఓ డా.నాగేశ్వర రావు,డిసిసిబి మాజీ అధ్యక్షులు కరాటం రాంబాబు, పోలవరం టిడిపి ఇన్చార్జ్ బోరగంశ్రీనివాసరావు,ప్రతినిధులు,ఆదివాసిపెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు చిర్రి బాలరాజు జిల్లా కలెక్టర్‌ను దుశ్శాలువా,మెమెంటోతో సత్కరించారు. గిరిజన మండలాల్లో ఉత్తమ సేవలందించిన సిబ్బందికి కలెక్టర్ సన్మానించారు.

ధాన్యం డబ్బులు కోసం రోడ్డెక్కిన రైతులు

- జాతీయ రహదారి దిగ్బంధం
- అధికారుల హామీతో ఆందోళన విరమణ

నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ : ధాన్యం అమ్మి మూడు నెలలు అవుతున్నప్పటికీ ఇప్పటివరకు డబ్బులు చెల్లించకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు రోడ్డెక్కారు.శుక్రవారంరైతు సంఘం, కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో చి ట్టవరం సమీపంలోని 216 జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు.మా డబ్బులు మాకు ఇవ్వండి అంటూనినాదాలుచేశారు.ఈసందర్భంగాపెద్ద ఎత్తునవాహనా లు నిలిచిపోయాయి. మండలంలోని పలు గ్రామాల నుండి పార్టీలకతీతముగా రైతులు పెద్ద ఎత్తునపాల్గొన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆందోళన చేస్తున్న రైతులను విరమింప చేసేందుకు ప్రయత్నించారు. ఉన్నతాధికారులువచ్చి హామీ ఇస్తేనే గాని ఆందోళన విరమించేది లేదనిరోడ్డుపై బైఠాయించారు.విషయం తెలుసుకున్న ఆర్డీవో అచ్యుత అంబరీష్ రైతులతో మాట్లాడారు.ఎన్నోసార్లు ఇలాగే చెప్పారు. సంబంధిత అధికారి హామీ ఇస్తేనే గాని ఆందోళన విరమించేది లేదని భీష్మించారు. దీంతో అచ్యుత అంబరీష్ పౌరసరఫరాల శాఖా జిల్లా మేనేజర్ శివరాంప్రసాద్‌తో మాట్లాడారు. పౌరసరఫరాల శాఖ మేనేజర్ కౌలురైతుల సంఘంజిల్లాప్రధాన కార్యదర్శి రామాంజనేయులు తో మాట్లాడుతూ ధాన్యండబ్బులుకచ్చితంగా సోమవారం సాయంత్రా నికి చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఒక సమయంలో రైతులు,అధికారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులతో కూడా నాయకులు కౌరు పెద్ది రాజు మరి కొంతమంది రైతులువాగ్వాదానికి దిగారు.ఈకార్యక్రమంలో కౌలురైతుల సంఘం నాయకులు కవురు శ్రీనివాసు,పిల్లి కామేశ్వరరావు, తానుకొండ సీతారామకృష్ణ, రైతులు మద్దిశెట్టి నాగేశ్వరరావు, నెక్కంటి శ్రీనివాసు, చిట్టినీడి వెంకటేశ్వరావు,ఇబ్బాఆదినారాయణ,కోరా సూర్యరావు,మార్టిన్, శీలం సత్యనారాయణ, గుబ్బల శ్రీనివాసు,బాలం మల్లేశ్వరావు,బాలం నాగభూషణం, కవురు గోపాలకృష్ణ, బారతాల నాగశ్వరావు, కోళ్ళ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన వీరుల జీవితగాథలను పాఠ్యాంశాల్లో చేర్చాలి - బంజారా బజరంగీ భేరి

చింతలపూడి,మేజర్ న్యూస్: ప్రపంచ గిరిజన దినోత్సవం సందర్భంగా బంజారా బజరంగీ భేరి ఆధ్వర్యంలో కృష్ణాపురం గ్రామం నందు గిరిజన పతాకాన్ని మండల నాయకులు భూక్యా బిగనాథం చేతుల మీదుగా ఎగురవేయడం జరిగింది. గిరిజన ఆశ్రమ బాలికొన్నత పాఠశాల మర్రిగూడెం నందు విద్యార్థినీలకు గిరిజన, జానపద పాటలు, నృత్యాల పోటీలు పెట్టి విజేతలకు బహుమతులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కరరావు మాట్లాడుతూ గిరిజనులు ప్రత్యేకమైన భాషను, సంస్కృతిని, ఆచార సంప్రదాయాలు కలిగి ఉంటారని అన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణుగోపాల్ మాట్లాడుతూ గిరిజనుల్లో బిర్సా, కొమురం భీమ్, సేవాలాల్, ఏకలవ్య, హాథిరామ్ లాంటి ఎందరో మహావీరులు ఉన్నారని అన్నారు. టి.నర్సాపురం, చింతలపూడి మండలాల్లోని మైదాన గిరిజనుల అభివృద్ధి కోసం మినీ ఐ.టి.డి.ఏ.ను టి.నరసాపురంలో ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్యా శ్రీనివాస్ నాయక్,పూసం సూర్యచంద్ర రావు,ధరావత్ రవి,భూక్యా సురేష్,భూక్యా సత్తిబాబు,తేజావత్ వెంకన్న, భూక్యా రాములు,సుగాలి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజనులు ఉన్నత చదువులతో అభివృద్ధి చెందాలి

భీమవరం,మేజర్‌న్యూస్: శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వశిష్ట కాన్ఫరెన్స్ హాలు నందుజిల్లాగిరిజనసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసుల దినోత్సవం కార్యక్రమమునకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గిరిజన కుటుంబాలు వారి పిల్లలను ఉన్నత చదువులను చదివించాలన్నారు.

చదువు ద్వారానే ఆర్థిక అభివృద్ధి సాధించగలమని అన్నారు. మన జిల్లాలో నివసిస్తున్న ఎరుకుల, యానాది, చెంచులు కుటుంబాలపై పూర్తి దృష్టి సారించడం జరిగిందని, ఇప్పటికే వారి కాలనీల్లో మౌలిక వసతులు మెరుగుదలకు, ఇళ్ళు మంజూరుకు, ఆధార్ కార్డులు జారీకి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. సమావేశంలో పలువురు గిరిజన నాయకులు మాట్లాడుతూ యానాదుల కులమునకు చెందినవారు అవగాహన లేక చదువుపై శ్రద్ధ చూపటం లేదని, వారికి ఆధార్ కార్డులు కూడా లేవని ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆధార్ కార్డులు కల్పించాలని కోరారు.

జీలుగుమిల్లి, పోలవరం, బుట్టాయిగూడెం ఐటిడిఏ పరిధిలో ఉన్న మండలాల వారినే ఎస్టీలుగా గుర్తించి పరిగణలోకి తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి డి.పుష్పరాణి,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి, బిసి సంక్షేమ శాఖ అధికారి జి వి ఆర్ కె ఎస్ ఎస్ గణపతి రావు, జిల్లా వైద్య శాఖ అధికారి డి.మహేశ్వరరావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి బి.పిచ్చియ్య, జిల్లా గిరిజన పరిరక్షణ హక్కుల అధ్యక్షులు కూతాడి శ్రీనివాసరావు, పశ్చిమగోదావరి జిల్లా గిరిజన విభాగం నియోజకవర్గాల అధ్యక్షులు సాలా మల్లేశ్వరరావు, కూతాడి నాగేశ్వరరావు, మానుపాటి సత్తిబాబు, బండి తాతాజీ, సాలా నరసయ్య, యానాదుల సంఘం అధ్యక్షులు తోటరంగయ్య ,తోట కాటంరాజు, తదితరులు పాల్గొన్నారు.

పొరుగు జిల్లాల నుండి ఇసుక పొందవచ్చు

భీమవరం,మేజర్‌న్యూస్: తూర్పు గోదావరి, బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల నుండి ప్రభుత్వం నిర్ణయిం చిన చార్జీలు చెల్లించి ఇసుకను ఉచితంగా పొందవచ్చునని తెలిపారు. శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఉసులుమర్రు, పెండ్యాల, నిడదవోలు మండలం పందలపర్రు స్టాక్ పాయింట్లు వద్ద రూ.270లు, బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం రావులపాడు -1అండ్ 2 స్టాక్ పాయింట్ల వద్ద రూ.265లు టన్ను ఒక్కింటికి చెల్లించి అందుబాటులో వున్న ఇసుకను పొందవచ్చు అన్నారు. ప్రతిరోజు ఏఏ జిల్లాల్లో, ఏఏ స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక లభ్యంగా ఉంది తెలియజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఉపకారగారాన్ని పరిశీలించిన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

నర్సాపురం,మేజర్న్యూస్ : ఉమ్మడి జిల్లాల న్యాయ సెవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ శుక్రవారంఉప కారాగారాన్ని పర్యవేక్షించి, నిందితుల కేసు వివరాలు, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు, అనారోగ్యంగా ఉన్న వారికి అందించే వైద్య సదుపాయాలు తదితర విషయాలను ముద్దాయిలను అడిగి తెలుసుకున్నారు. జైల్ ప్రాంగణంలో ఉన్న ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని అవసరమైన వారు ఉపయోగిం చుకోవాలని తెలిపారు. జైల్ ముద్దాయిలకు నియమించబడిన లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ అందరూ భాద్యతగా పని చేయాలని ఈ సందర్భంగా మాట్లాడారు. వంటశాల, స్టోర్ రూంను, తనిఖీ చేశారు. జైల్ ప్రాంగణంలో ఏర్పాటు చేయబడిన ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప కారాగారం పర్యవేక్షణాధికారి టి.అప్పారావు, జైల్ సిబ్బంది, జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ న్యాయవాది కె.శిరీష పి.ఎల్.వి వరలక్ష్మి ,ఉచిత న్యాయ సలహా దారుడు వి. హెచ్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొప్పర్రు జడ్పీ హైస్కూల్ చైర్మన్‌గా పోలిశెట్టి

నర్సాపురం రూరల్,మేజర్న్యూస్ : విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలోని కొప్పర్రు గ్రామంలోగల జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం డైరెక్టర్లు, చైర్మన్ ఎన్నిక నిర్వహించారు.హైస్కూల్ ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలలో చైర్మన్‌గా పోలిశెట్టి వెంకటేశ్వరరావు (కొండ), వైస్ చైర్మన్ పిల్లిలక్ష్మి (లిఖితపూడి)గా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కొప్పర్రు, లిఖితపూడి గ్రామానికి సంబంధించిన పెద్దలు,గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, వార్డ్ మెంబర్స్, స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీని పలువురు అభినందించారు.

అంబేద్కర్ మహా విగ్రహంపై దాడికి ఖండన

– రాష్ట్ర గవర్నర్ రాజీనామా చేయాలి

: నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె డిమాండ్

ఏలూరు,మేజర్ న్యూస్: కూత వేటు దూరంలో ఉన్న గవర్నర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై దాడిజరుగుతుంటే ఎందుకు మౌనం వహిస్తున్నారని,దళితుల మీద, ఎస్సీ ఎస్టీ బీసీల మీద,విగ్రహాల మీద దాడులు జరుగుతుంటే, చంపుతుంటే ఈ ప్రభుత్వాలు ఎందుకు అరికట్టలేకపోతున్నాయని? నేషనల్ దళిత జెఏసిచైర్మన్ పెరికే వం ప్రసాదరావు ప్రశ్నించారు. తక్షణమే భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ, పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ ఆత్మ పరిశీలన చేసుకోవాల న్నారు.తక్షణమే ఇలాంటి దాడులు ఆపాలని, ఇది పిరికి పందల చర్య అని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న దాడులు ప్రపం చమంతా చూస్తున్నారని ఈ దాడులపై ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకోవాలని వరప్రసాద రావు డిమాండ్ చేశారు. ఆమ్నెష్టి ఇంటర్నే షనల్ జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు.ఒకవేళ వైయస్ జగన్మోహన్ రెడ్డిపేరు తీసేయాలి అంటే అర్ధరాత్రి లైట్లు ఆర్పేసి,అధికారుల సమక్షంలో మారణ ఆయుధాలతో దాడి చేసి ఆపేరు తొలగించాల్సిన అవసరం ఏమిటని ఇది కచ్చితంగా భారత రాజ్యాంగం పైన దాడి అని పెరి కె వరప్రసాదరావు తీవ్రంగా ఖండించారు.

ఎంఇఓ -2గా బాధ్యతలు స్వీకరించిన భాస్కర కుమార్

భీమడోలు,మేజర్న్యూస్:భీమడోలుమండలవిద్యాధికారి-2- ఎం.భాస్క రకుమార్శుక్రవారంఉంగుటూరు మండలవిద్యాధికారి-2-గా అదనపు బాధ్యతలను స్వీకరించారు.ఉంగుటూరు మండల విద్యాధికారి -2 ఉద్యోగ విరమణ చేసిన కారణంగా ఏర్పడిన ఖాళీలో భీమడోలు మండల విద్యాధికారి-2 కు విద్యాశాఖ ఆర్జెడి అదనపు బాధ్యతలను కేటాయించారు. ఉంగుటూరు మండల విద్యాధికారి -2-గా అదనపు బాధ్యతలు స్వీకరించిన భాస్కర కుమార్‌ను భీమడోలు మండల విద్యాధికారి-1 ఇ.శ్రీనివాసరావుతోపాటుపలువురు భీమడోలు మండల వనరుల కేంద్రంఅధికారులుసిబ్బంది అభినందించారు.

చెత్త వేస్తే శిక్ష తప్పదని బోర్డులు ఏర్పాటు చేసిన అధికారులు

నర్సాపురం,మేజర్ న్యూస్ : రోడ్డు పక్కన, ఖాళీ ప్రదేశాలలో, నివాస ప్రాంతాలలో చెత్తను వేస్తే ఆ వ్యక్తుల పైన, చెత్త వేసే వాహనాల పైన మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోనున్నారు. ప్రతిరోజు చెత్త సేకరణ కోసం ఇంటింటికి వాహనాలను పంపిస్తూ ఉన్నారు. కొంతమంది పనుగట్టుకుని కాళీ ప్రదేశాలలో వాహనాలపై చెత్తను తీసుకొచ్చి వేస్తున్నారు. ఇకపై అలా జరిగితే ఊరుకునేది లేదని ఆ వాహనాలు సీజ్ చేయటమే కాకుండా, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావు తెలిపారు. ఖాళీ ప్రదేశాలలో చెత్త వేయడం ద్వారా దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు ప్రబలుతాయని ఆయన అన్నారు. ఇప్పటికే అనేకచోట్ల బోర్డులు ఏర్పాటు చేశామని ప్రజలు సహకారమందిస్తే పట్టణాన్ని సుందరముగా తీర్చుదిద్దుకోవచ్చని కమిషనర్ అన్నారు.

జుత్తిగ హైస్కూల్ చైర్ పర్సన్‌గా లక్ష్మీకాంతం

పెనుమంట్ర,మేజర్ న్యూస్: జుత్తిగ హైస్కూల్ పేరెంట్స్ కమిటీ స్కూల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక జరిగినది. స్కూల్ చైర్మన్‌గా బొక్క లక్ష్మీకాంతం, వైస్ చైర్మన్గా కంకిపాటి నరేష్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం ,స్కూల్ స్టాఫ్, టిడిపి జనసేన బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

63 మంది పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతి

ఏలూరుమేజర్న్యూస్: రాష్ట్ర ప్రభుత్వంపంచాయతీరాజ్‌శాఖలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు, జూనియర్ సహాయకులకు పదోన్నతి అవకాశం కల్పించింది. దానిలో భాగంగా డైరెక్టర్ పంచాయతీ రాజ్,గ్రామీణభివృద్ధి శాఖ వారి ఆదేశాలు మేరకు జిల్లాలో 80 మంది గ్రేడ్-2 జూనియర్ సహాయకులు,సానిటరీ ఇన్స్పెక్టర్ సిబ్బందికి గ్రేడ్-2 పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతికి అర్హత సాధించారు. అయితే వీరిలో 17 మంది వ్యక్తిగత కారణాలు వలన పదోన్నతి వదులుకోగా 63 మందికి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి పదోన్నతి ఉత్తర్వులు జారిచేసారు. సందర్భంగా గ్రేడ్-2గా పదోన్నతి పొందిన సిబ్బంది జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఉత్తర్వులు కాపీ తీసుకున్నారు. పదోన్నతి కోసం ఏళ్ళ తరబడి నిరీక్షణ చేశామని, కూటమి ప్రభుత్వంలో న్యాయం జరిగిందని పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

మందుల షాపుల్లో తనిఖీలు - బయటపడిన అవకతవకలు

ఏలూరు,మేజర్న్యూస్: మందుల కొనుగోలు, అమ్మకాలకు తప్పనిసరిగా బిల్లులు ఉండాలని వైద్యుల ప్రిస్క్రిప్షన్ పైన మాత్రమే మందులు విక్రయి ంచాలి. గర్భ నిరోధక మాత్రలు అబార్షన్ కిట్లు వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయిస్తే షాపు లైసెన్స్ రద్దు చేయడంతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని ఏడి హరి ప్రసాద్, డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు డాక్టర్ బాలు హెచ్చరించారు. ఏలూరులో శుక్రవారం సద్భావన మెడికల్స్, సూర్య మెడికల్స్, సిరి మెడికల్స్, గ్లోబల్ మెడికల్, అరుణోదయ మెడికల్స్, సాయి శ్రీ పవన్ మెడికల్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహిం చారు. ఇందులో ఒక షాపులో అబార్షన్ కిట్లు, మరో రెండు షాపుల్లో నార్కోటిక్ డ్రగ్స్ మిస్ యూస్ అయినట్లుగా గుర్తించాం అన్నారు.

వాటిపై చర్యలు తీసుకుంటామని,ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఇప్పటికేగణపవరం,తాడేపల్లి గూడెం, భీమవరంలలో మూడు షాపుల లైసెన్సులు రద్దు చేశాం అన్నారు.శుక్రవారం ఏలూరులో జరిపిన తనిఖీల్లో ఏడి హరి ప్రసాద్‌తో పాటు డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు డాక్టర్ బాలు, మల్లికార్జున పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం తాగునీటి సరఫరాపై దృష్టించాలి

ముదినేపల్లి ,మేజర్ న్యూస్ : పారిశుద్ధ్యం , తాగునీటి సరఫరాపై ప్రజా ప్రతినిధులు , కార్యదర్శులు ప్రత్యేక దృష్టిని సారించాలని ఈఓ పిఆర్టి దూలం లక్ష్మీనారాయణ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు,గ్రామ కార్యదర్శులకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం కార్యదర్శులు,గ్రామప్రజాప్రతినిధులుపారిశుద్ధ్యం పరిరక్షణ,ఈగలు, దోమలు నివారణ గ్రామాలలో మరుగు నీటిని తరలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య సమస్యలపై వైద్య ఆరోగ్యశాఖ తమ కార్యచరణ సత్వరం చేపట్టాలన్నారు. గ్రామంలో తాగునీటి సరఫరా , వీధిలైట్ల నిర్వహణపై దృష్టిని పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సుబ్బారావు ,పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

భీమడోలు,మేజర్ న్యూస్: మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, భీమడోలు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ,జూనియర్ కళాశాల ప్రధాన ఆచార్యులు బి. రవికుమార్, వంగా నాగేశ్వరరావు కోరారు. కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్(జాతీయ సేవా పథకం) ప్రాజెక్ట్ అధికారులు జి నాగరాజు, బిశశికాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలవిద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. గుండుగొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన అధికారులు, సిబ్బంది నాగదుర్గ,మురళీ, చంద్రకళ ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్త పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా కళాశాలల ప్రధాన ఆచార్యులు మాట్లాడుతూ, వాతావరణ పరిస్థితుల కారణంగా డెంగ్యూ వ్యాధి ప్రభలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. దీని ప్రభావం విద్యార్థుల భవిష్యత్తుపై ఎక్కువగా పడే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు.దీనినివారణకు దోమలను అరికట్టవలసి ఉందన్నారు. కార్యక్రమంలోకళాశాలఇన్చార్జి ప్రిన్సిపాల్ డిఎంబిబి సింగ్, పాల్గొన్నారు.

సజావుగా విద్యాకమిటి ఎన్నికలు

వేలేరుపాడు,మేజర్న్యూస్ : మండలంలోని 54 ప్రభుత్వ పాఠశాలల విద్యా కమిటీ ఎన్నికలు గురువారం సజావుగా జరిగాయి. వేలేరుపాడు జడ్పీ ఉన్నత పాఠశాల చైర్మన్‌గా భేతి శ్రీనివాస రావు,వైస్ చైర్మన్‌గా కట్టం కనకదుర్గ ఎన్నికయ్యారు. కస్తూరీ భా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల చైర్మన్‌గా సీ హెచ్ రజినీ,వైస్ చైర్మన్‌గా కె.శ్రీను వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు.అలాగే శివకాశి పురం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల చైర్మన్‌గా యం.ఇంద్ర, వైస్ చైర్మన్‌గా యం.కన్నయ్య ఎన్నికయ్యారు. పాత పూచీరాల ప్రైమరీ స్కూల్ చైర్మన్ గా పొట్ల మోహన్ దొర, నాగుల గూడెం స్కూల్ చైర్మన్‌గా బంధం భద్రమ్మ ఎన్నికయ్యారు. తహసీల్దార్ చల్లన్నదొర,యంపీడీఓ శ్రీహరి, యంఈఓ, యస్‌హెచ్ఓల పర్యవేక్షణలో ఈ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన అనిత కుమారి

పెనుగొండ,మేజర్ న్యూస్: పెనుగొండ మండలం నూతన తహసీల్దార్ బాధ్యతలు స్వీకరించిన జి. అనిత కుమారికి పెనుగొండ మేజర్ పంచాయతీ సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జి.అనిత కుమారి మాట్లాడుతూ పెనుగొండ మండలానికి రావడం తనకు చాలా సంతోషకరంగా ఉందని, ఇక్కడ పని చేసే వారు చాలా ఆప్యాయతగా మాట్లాడుతారని, మండలానికి సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేయాలని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా పెనుగొండ సర్పంచ్ తాసిల్దార్ జి.అనితా కుమారిని శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విశేష పుష్పాల అలంకరణలో కుంకుళ్ళమ్మ



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: చిన్న వెంకన్న ఆలయాన్ని కి ఉపాలయమైన కుంకుళ్ళమ అమ్మవారి ఆలయంలో క్షేత్ర దేవత కుంకుళ్ళమ్మ వారిని శుక్ర వారం విశేష పుష్పల అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు

.శ్రావణ మాసం మొదటి శుక్రవారం కావడంతో ఉదయం నుండి మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించుకున్నారు. కుంకుళ్ళమ్మ అమ్మ వారికి అర్చకులు విశేష కుంకుమపూజలు హెూమాలు జరిపి హారతులు సమర్పించారు. శ్రావణమాసంలో అమ్మవారిని దర్శిస్తే సకల సౌభాగ్యాలుకలుగుతాయన్న నమ్మకంతో అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలనుస్వీకరించారు.తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు ఆలయం ప్రాంగణం మహిళా భక్తులతో సందడిగా మారింది.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంకి పాలాభిషేకం

పాలకొల్లు,మేజర్ న్యూస్: స్థానిక గాంధీ బొమ్మల సెం టర్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వైఎస్ ఆర్సిపి శ్రేణులు పాలాభిషేకం చేశారు, విజయవాడలో జరి గిన శిలాఫలక చిత్రంపై వైసీపీ శ్రేణులు మండిపడ్డారు, ఈ సందర్భంగా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ఎడ్ల తాతాజీ మాట్లాడుతూ విగ్రహం వద్ద శిలాఫలకం విధ్వంసం సృష్టించడం హేయమైన చర్యని ఇటువంటి దశ్చర్య లకు పాల్పడ్డ వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు, ఖండవిల్లి వాసు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతూ ఉంటాయని అలా అని ఒక పార్టీ నిర్మించిన స్థానంలో వేరే పార్టీకి చెందిన వ్యక్తులు ఇటువంటి విధ్వంసంకు పాల్పడడం దారుణమైన విషయమని అన్నారు, ఈ కార్యక్రమంలో కుచ్చుల స్టాలిన్, జోగాడ ఉమామహేశ్వరరావు, జోగి వెంకటేశ్వరరావు, పాలపర్తి కృప నాథ్, పెచ్చెట్టి కృష్ణాజి, వైసీపీ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

రసాయన అవశేషాలు లేని పురుగు మందులు వాలడాలి

భీమడోలు,మేజర్న్యూస్:రసాయన అవశేషాల ప్రభావం లేని నాణ్యమైన వ్యవసాయ దిగుబడులను సాధించేందుకు రైతుల ప్రాధాన్యత ఇవ్వాలని భీమడోలు వ్యవసాయ అధికారి ఉషారాణి కోరారు. దుద్దేపూడి గ్రామంలో మేలైన యాజమాన్య పద్ధతుల పొలంబడి కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ క్షేత్రాల వద్ద వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది రైతులను కలిశారు. వారి పంటలు పరిశీలించారు. రైతులు అమలు చేస్తున్న విధానాలను గమనించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, రైతులు పురుగు మందుల వాడకాన్ని వ్యవసాయ అధికారులు సలహాలు సిఫారసు మేరకు తగు మోతాదుల్లో మాత్రమే వాడాలని కోరారు. నాణ్యమైన దిగుబడుల సాధనకు ఈ విధానాలు సహకరిస్తాయన్నారు. ఇదే క్రమంలో పురుగు మందుల వాడక ప్రభావం మానవాళికి చేటు చేసే అంశాలను వివరించారు. చార్టుల ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులు, పకృతి వ్యవసాయం విభాగం సిబ్బంది అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

శ్రీ కనకదుర్గ అమ్మవారికి 108 రకాల సారి బహూకరణ

ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక 35వ డివిజన్ 12 పంపులు సెంటర్ లో వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో మొదట శ్రావణ శుక్రవారం కావడంతో భక్తులతో రద్ది పెరిగిందని ఆలయ అర్చకులు రాజు వివరించారు.ఆలయ ప్రాగణ మంతా అమ్మవారి నామస్మరణతో మారు మ్రోగింది.108 మంది మహిళల భక్తులతో 108 రకాలు అయిన స్వీట్స్, ఫ్రూట్స్,పిండి వంటలతో వండిన పదార్థాలతో, పులిహెూర,చక్కర పొంగలి,దద్దోజనం, పానకం,చలివిడి, వడపప్పు,కొబ్బరి బొండాలు,అరటి పళ్ళు గెలలతో,చీర,జాకెట్టు,గాజులు, పసుపు,కుంకుమలతో మంగళ వాయిద్యాలతో నగర పురవీధులలో అమ్మవారి నామస్మరణతో ఆలయానికి విచ్చేశారు.

పుట్టినింటి నుండి తెచ్చిన సారిని అమ్మవారికి బహుకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని గోత్రనామాలతో అష్టోత్తర,కుంకుమ పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకు న్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ,ప్రసాదాలు వితరణ చేశారు.

కార్పొరేట్స్ క్విట్ ఇండియా అంటూ నిరసన

– రైతు సంఘాలు, కార్మిక సంఘాల నాయకుల డిమాండ్

ఏలూరు,మేజర్ న్యూస్: దేశ సంపదను కొల్లగొడుతున్న, వ్యవసాయ రంగాన్ని కబలిస్తున్న కార్పొరేట్ కంపెనీలను దేశాన్ని నుండి తరిమికొట్టాలని,కేంద్ర మోడీ ప్రభుత్వ కార్పొరేట్ కంపెనీల అనుకూల విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా ఏలూరు విజయ విహార్ సెంటర్ లోని రిలయన్స్ షాపింగ్ మాల్ వద్ద శుక్రవారం రైతు సంఘాల సమన్వయ కమిటీ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలోపెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేట్స్ క్విట్ ఇండియా అంటూ రైతులు,కార్మికులు నినదించారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్)రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.కె భాషా,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి (అన్నే భవనం)కె.శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి (స్ఫూర్తి భవనం) దేగా ప్రభాకర్,కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహనరావు, బి కే ఎం యు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు,ఐఎఫ్‌టియు నాయకులు గడసాల రాంబాబు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు బి సోమయ్య తదితరులు మాట్లాడారు.దేశ స్వాతంత్ర్యం కోసం 1942 ఆగస్టు 9న జరిగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశ సంపదను లూటీ చేస్తున్న కార్పొరేట్ కంపెనీలను దేశం నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాలు, కార్మిక సంఘాలు,వ్యవసాయ కార్మిక సంఘాలు,ప్రజా సంఘాల నాయకులు ఆర్.లక్ష్మణరావు, మన్నవ కృష్ణ చైతన్య, పి.కిషోర్, కూచిపూడి నాగేశ్వరరావు, ఎ.అప్పలరాజు, కడుపు కన్నయ్య, కే. కృష్ణమాచార్యులు,తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపట్ల అప్రమత్త

అగిరిపల్లి,మేజర్ న్యూస్ : విద్యుత్ షార్ట్ సర్క్యూట్, గ్యాస్ లీకేజి, ఇంధనం లీకేజీ తదితర అగ్నిప్ర మాదములు జరగకుండా, అన్నిరకముల ముందు జాగ్రత్త అవసరమని నూజివీడు ఫైర్ స్టేషన్ అధికారి డి.మత్తయ్య అన్నారు. శుక్రవారం మండలం లోని తోటపల్లి గ్రామంలో గల హీల్ పారడైజ్ సెకండరీ స్కూల్ మరియు జూనియర్ కాలేజీ విద్యార్థినీ,విద్యార్థులకు ఫైర్ సేఫ్టీ టెక్నిక్స్ పై మాక్ డ్రిల్ నిర్వహించారు.ఈ సందర్భంగా సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఇంధనం వలన జరిగే అగ్ని ప్రమాదాలను ఫోమ్ ద్వారా నియంత్రిస్తారని,మిగిలిన అగ్ని ప్రమాదాలలో నీటిద్వారా,కార్బన్ డైయాక్సిడ్ యంత్రాల ద్వారా మరియు చిన్న,చిన్న మేళకువల ద్వారా నిలువరించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ పవన్,హీల్ సిఈఓ కూరపాటి అజయ్ కుమార్, ప్రిన్సిపాల్ బి. సాయిబాబు, అకాడమిక్ ఇంచార్జ్ మిక్కిలినేని హరీష్,ఫైర్ స్టేషన్ సిబ్బంది, పలువురు ఉపాధ్యాయు లుతదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం పై దాడి నిందితులను శిక్షించాలి

భీమవరం,మేజర్ న్యూస్: విజయవాడలోని స్వరాజ్ మైదానంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహంపై జరిగిన దాడిని అంబేద్కర్ ఆలోచన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవ్వాకుల. వి.ఆర్. భరత్ కుమార్ తీవ్రంగా ఖండించారు. మాజీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక చారిత్రక ఘట్టానికి ఆధ్యుడై ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని స్వరాజ్ మైదానంలో ఆవిష్కరించారు . ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి. ఈ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేరును 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ శిలాఫలకంపై కొంతమంది దుండగులు దాడి చేసి, ధ్వంసం చేయడం ఇది తీవ్రమైన అపరాధం. దుండగులు ఎవరైనా సరే పట్టుకొని వెంటనే శిక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంటుంది. విజయవాడలోని విగ్రహంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించాలని భరత్ డిమాండ్ చేశారు. మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు అందరూ తీవ్రంగా ఖండించాలన్నారు.

12 నుండి సర్పంచ్, కార్యదర్శులకు శిక్షణ

కుక్కునూరు,మేజర్న్యూస్ : మండల పరిధిలోని 15 గ్రామ పంచాయతీల సర్పంచులకు మరియు కార్యదర్శులకు ఈనెల 12 నుండి 14 వరకు మూడు రోజులపాటు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని ఆ శిక్షణలో శానిటేషన్ డ్రింకింగ్ వాటర్ ఎల్ఈడీ లైట్లు ఇలా మొదలైన కార్యక్రమాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అందుకు సర్పంచులు కార్యదర్శులు అందరూ విధిగా హాజరు కావాలని స్థానిక ఎంపీడీవో నరసింహారావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

జిల్లాలో మాతృ, శిశు మరణాలు నివారించాలి

– గర్భిణీ స్త్రీలు, శిశువులు పట్ల నిరంతర వైద్య పర్యవేక్షణ

– వైద్యులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ నాగరాణి

భీమవరం,మేజర్ న్యూస్: జిల్లాలో మాతృ శిశు మరణాలు ఎట్టి పరిస్థితుల్లో జరగకూడదని, నిరంతర వైద్య పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు మాతృ, శిశు మరణాలుపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ కేసును డాక్టరే పర్యవేక్షించాలని ఆదేశించారు. హైరిస్క్ కేసులు పై అతి జాగ్రత్తగా వైద్యాధికారులే చూడాలని ఎఎన్ఎం, సూపర్ వైజర్లపై పెట్టకూడదన్నారు. వైద్యాధికారులే ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సుఖవంతంగా ప్రసవం అయ్యే వరకు వైద్యుల పర్యవేక్షణ తప్పనిసరి అన్నారు. మరణాలకు గల కారణాలను సంబంధిత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో మాతృ,శిశు మరణాలు పునరావృత్తం కాకుండా చూడాలని ఆదేశించారు.

గర్భిణులను ఎఎన్ఎంలు జాగ్రత్తగా చూడాలన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం జూలై నెల ఆఖరి వరకు రెండు మాతృ మరణాలు, ఆరు శిశు మరణాలు నమోదైనట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డిఎంహెచ్వో డాక్టర్ డి.మహేశ్వరరావు, జిల్లా ఇమునైజేషన్ అధికారి డాక్టర్ దేవ సుధా లక్ష్మి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ సూర్యనారాయణ, భీమవరం ఏరియా హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ మాధవి కళ్యాణి, అనేస్తేసియోలాజి డాక్టర్ స్వర్ణకుమారి, నరసాపురం డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వరప్రసాద్, ఎఫ్ ఓ జి ఎస్ ఐ ప్రతినిధి డాక్టర్ ఐ.లక్ష్మి, పెడిట్రియన్ పెడిట్రిషియన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఐసిడిఎస్ ఈవో, ఆయా మండలాల వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు అందించే ఆహార విషయాల్లో రాజీ పడవద్దు

దెందులూరు,మేజర్ న్యూస్: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ దెందులూరు లోని ప్రభుత్వ బాల సదనంను సందర్శించారు. బాలలకు అందిస్తున్న సౌకర్యాల పైన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆహారం, పరిశుభ్రత, వసతి, రక్షణ,వైద్యం మొదలైన వాటిపై వివరణ అడిగి తెలుసుకున్నారు. బాలలతో ముచ్చటిస్తూ వారి వివరాలు, తల్లిదండ్రుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందించే ఆహార విషయాల్లో రాజీ పడవద్దు అని, సంస్థకు గాని పిల్లల తల్లిదండ్రులు కానీ ఎటువంటి న్యాయ సహాయం అవసరమైన పక్షంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థల సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలసదనం ఉద్యోగులు దుర్గా మల్లేశ్వరి చంద్రిక పాల్గొన్నారు.

23న నరసాపురంలో ఉద్యోగ దిక్సూచి

– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం,మేజర్ న్యూస్: ఆగస్టు 23న నరసాపురంలో నిర్వహించే "ఉద్యోగ దిక్సూచి" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని నిరుద్యోగ యువత ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు పొందాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ కెరీర్ సర్వీస్ ఆధ్వర్యంలో నరసాపురం వై.న్ డిగ్రీ కాలేజీ నందు ఆగస్టు,23న ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో అమర రాజా గ్రూప్. షిరిడి సాయి సాఫ్ట్ వేర్ కన్సల్టెన్సీ, జగదీష్ మెరైన్, సంధ్యమెరైన్, సూర్యామిత్ర ఎగ్జిమ్ ప్రైవేట్ లిమిటెడ్, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ముత్తూట్ ఫైనాన్స్, హెటిరో ఫార్మా, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, బ్లూ స్టార్ మొదలైన ప్రముఖ కంపెనీలతో పాటు మరికొన్ని ఇతర కంపెనీలలో జూనియర్ సాఫ్ట్ వేర్ డెవలపర్, టెస్టింగ్ డెవలపర్, ఫిట్టర్, ఎలక్ట్రిషియన్, సూపర్వైజర్, ఫార్మా అసిస్టెంట్, మెషిన్ ఆపరేటర్, లోన్ ఆఫీసర్ మొదలైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. వివిధ కంపెనీలలో సుమారు 450 పైగా ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు 18 నుండి 35 సంవత్సరాల వయస్సు మధ్య కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు అర్హులని, కంపెనీల నిబంధనలను అనుసరించి ఎంపిక చేస్తారని, నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ లింకు https//tinyurl.com/Placement-cell-WG ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు. ఇతర వివరములకు నాగేంద్ర – 95020 24765, ప్రసన్న – 70138 96277, రాధిక – 94418 41622 నెంబర్ల నందు సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

సైబర్ నేరస్తుడి అరెస్టు, రిమాండ్

ఏలూరు, మేజర్ న్యూస్: ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరస్తుడు సోషల్ మీడియా ద్వారా ఫోటోలను డౌన్లోడ్ చేసుకుని న్యూడ్ ఫోటోలు గా మార్ఫింగ్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తున్న ముద్దాయిని ఏలూరు రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఫిర్యాది సుశాని దివ్య భర్త నరేష్, చాటపర్రు గ్రామం, ఏలూరు మండలం అనే వారిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు.ముద్దాయిషేక్. షకీర్, తండ్రి సందాని, ముస్లిం, బెండదిబ్బ గ్రామం, సంగం మండలం, నెల్లూరు జిల్లాకు చెందిన యువకుడుని అరెస్టు చేసినట్లు తెలిపారు.ఏలూరు మండలం చాటపర్రు గ్రామంలో నివాసం ఉంటున్న ఫిర్యాది తన ఫోన్లో తన కుమార్తె ఫోటోను ప్రొఫైల్ ఫోటో పెట్టుకోగా ఒక గుర్తు తెలియని వ్యక్తి ఆ ఫోటోలను న్యూడ్ ఫొటోలతో మార్ఫింగ్ చేసి వాటిని తిరిగి ఫిర్యాదుకు పెట్టి డబ్బుల కోసం వేధిస్తున్నడనే ఫిర్యాదుపై ఈనెల 2వ తేదీన ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. కేసు దర్యాప్తు చేపట్టిన ఏలూరు వన్ టన్ ఇన్స్పెక్టర్ ఎన్ రాజశేఖర్, ఏలూరు రురల్ సబ్ ఇన్స్పెక్టర్ కె. రాజారెడ్డి ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్శివకిశోర్ ఆదేశములతో ఏలూరు సబ్ డివిజన్ డిఎస్పి డి.శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో ఏలూరు జిల్లా సైబర్ క్రైమ్ వారి సహాయముతో దర్యాప్తు చేసి ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్కి పంపడం జరిగిందని పోలీస్ అధికారులు వెల్లడించారు.పై ముద్దాయి సుమారుగా 20 మంది మహిళలకు సంబంధించిన ఫోటోలు వాట్సప్ ప్రొఫైల్ నుండి డౌన్లోడ్ చేసుకొని మార్ఫింగ్ చేసి వారిని కూడా బ్లాక్ మెయిల్ చేయడం జరిగిందన్నారు.మీ ఫోటోలను సోషల్ మీడియా నుండి డౌన్లోడ్ చేసుకుని మిస్ యూస్ చేసే అవకాశం ఉందని,తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వన్టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్రాజశేఖర్ తెలిపారు.

బోనస్ ఇవ్వాలని కోరుతూ వంగూరు ఆగ్రో ఇండస్ట్రీస్ వద్ద ధర్నా

పెదవేగి,మేజర్న్యూస్ : గౌతమి ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ వద్ద శుక్రవారం ఫ్యాక్టరీ వద్ద కార్మికులతో ధర్నానిర్వహించారు.ఈ ధర్నాని ఉద్దేశించి ఐఎఫ్ టియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు మాట్లాడుతూ 2024 మార్చ్లో కార్మికులకు ఇవ్వాల్సినటువంటి బోనస్ ఇప్పటివరకు యాజమాన్యం చెల్లించలేదు. బోనస్ఇచ్చేవిషయంలోతాత్సారం చేసుకుంటూ కార్మికులతో ప్రొడక్షన్ చేయించుకుంటూ వారి పని వారు ముందుకు నడుపుతున్నటువంటి పరిస్థితుల్లో తప్పని పరిస్థితుల్లో మహిళా కార్మికులు ధర్నా చేపట్టటం జరిగినదన్నారు . అదేవిధంగా జీతభత్యాలు కూడా పెంచవలసినటువంటి సమయం దగ్గరకు వచ్చినది ఈ రెండు సమస్యలపై యజమాన్యం ముందుకు వచ్చి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మూడు రోజుల్లో మేనేజ్మెంటు వారు ఈ సమస్య పరిష్కారం కి ముందుకు రాకపోతే త్వరలో ఛలో డిసిఎల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఏలూరు వారి వద్దకు వెళతామని తెలియజేశారు. ధర్నా వద్దకు మేనేజ్మెంట్ నాగేశ్వరరావు వచ్చి మాకు నాలుగు రోజులు టైము ఇప్పించవలసిందిగా కోరి హైదరాబాద్ మేనేజ్మెంట్ వారితో ఫోన్లో మాట్లాడించారు. అనంతరం కార్మికులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ ప్రెసిడెంట్ జానంపేట పద్మ, అలీసమ్మ, చిన్న రాణి, అనసూయమ్మ, కృప,మోతి భవాని, లిల్లీ పుష్ప, ఎం లక్ష్మి, తోట రాణి బేబీ, సావిత్రి తదితరులు సారథ్యం వహించారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

– లచ్చిగూడెం గ్రామంలో గిరిజనులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేసిన ఏఎస్పి రాహుల్ మీనా

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు మండలంలోని లచ్చిగూడెం గ్రామాన్ని శుక్రవారం ఏఎస్పి రాహుల్ మీనా సందర్శించి లచ్చిగూడెం గ్రామ ప్రజలకు ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా గిరిజనులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పోలీస్శాఖ ఎటువంటి సహాయం అందించాలో సంపూర్ణంగా అందించే ప్రయత్నం చేస్తామని గిరిజనులకు హామీ ఇచ్చారు. గంజాయి పంట పండించడం రవాణా చేయడం గంజాయి తాగడం నేరమని, గంజాయి కేసుల్లో ఇరుక్కుని యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. అనంతరం గ్రామస్తులకు దుప్పట్లు పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో చింతూరు సిఐ గజేంద్ర కుమార్, చింతూరు ఎస్ఐ శ్రీనివాస్, డొంకరాయి ఎస్ఐ శివకుమార్ పాల్గొన్నారు.

భారతీయ మహిళా రెజ్లర్‌కు ఘోర అవమానం

– డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు యస్.వి.యన్ శర్మ

ఆచంట,మేజర్ న్యూస్: 2024 ప్యారిస్ ఒలంపిక్స్‌లో భారతీయ రెజ్లింగ్ క్రీడాకారిణి వినేష్ ఫోగట్ కు జరిగిన అన్యాయంపై దేశ ప్రజానీకం యావత్తూ ఐఖ్యంగా పోరాడాలని డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు యస్.వి.యన్ శర్మ, జిల్లా సహాయ కార్యదర్శి పిల్లి చంటిబాబు పిలుపునిచ్చారు. వినేష్ ఫోగట్ కు సంఘీభావంగా శుక్రవారం స్థానిక సంతమార్కెట్ వద్ద గల ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాల వద్ద విధ్యార్థులు,క్రీడాకారులతో కలసి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సంధర్భంగా శర్మ, చంటిబాబు మాట్లాడుతూ ప్యారిస్ ఒలంపిక్స్ క్రీడల్లో వంద గ్రాముల అధిక బరువు నెపంతో వినేష్ ఫోగట్ ను ఏకపక్షంగా అనర్హురాలిగా ప్రకటించడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇది కేవలం ఫోగట్ పైన మాత్రమే కాదు యావత్ ప్రపంచ క్రీడాకారుల క్రీడా స్ఫూర్తి పై దాడిగా అభివర్ణించారు.అంతర్జాతీయ క్రీడా యవనికపై భారతీయ మహిళా రెజ్లర్‌కు ఘోర అవమానం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసారు. క్రీడా మంత్రిత్వ శాఖ,భారతీయ రెజ్లింగ్ సమాఖ్య, సిబ్బందిపై న్యాయ విచారణ జరిపించాలని, ఫోగట్ రాజీనామాను ఉపసంహరించుకునేలా చర్చించాలని కోరారు. కార్యక్రమంలో గుమ్మడి తేజ,మనశ్వి ఆర్.ఎమ్.సి కుమార్ అరిగేల సురేష్,వాలీబాల్ క్రీడాకారులు పల్లపు రాజు,దుర్గాప్రసాద్,సి.హెచ్ స్వరూప్ కె.శాంసన్ ,ఎన్. జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

మార్టేరులో ఆర్టీసీ కార్గో సర్వీస్ ప్రారంభం

పెనుమంట్ర,మేజర్ న్యూస్ : నరసాపురం ఆర్టీసీ డిపో పరిధిలో స్థానిక కోడేరు రోడ్ లో గల ఆర్కే కాంప్లెక్స్ నందు ఆర్టీసీ కార్గో సర్వీస్ లను డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. మార్టేరు పరిసర ప్రాంతాల ప్రజలు కార్గో కొరియర్ సర్వీసులు, బస్ రిజర్వేషన్ కొరకు సేవలను మార్టేరు లోనే పొందవచ్చని తెలియజేశారు. మార్తేరు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు, మార్టేరు నుండి పాలకొల్లు భీమవరం తణుకు రాజమండ్రి మాత్రమే కాకుండా విజయవాడ గుంటూరు హైదరాబాద్ మద్రాసు బెంగళూరు లాంటి దూర ప్రాంతాలకు కూడా ఆర్టీసీ కార్గో సేవలు కొరియర్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు, స్థానిక కార్గో ఏజెంట్ బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మార్టేరు పరిసర ప్రాంత ప్రజలు కార్గో సేవలను బస్ రిజర్వేషన్ సేవలను వినియోగించుకోవాలన్నారు, ఈ కార్యక్రమానికి పెనుమంట్ర, పెనుగొండ శాఖ మానవతా సభ్యులు కొత్త సత్యనారాయణమూర్తి, కర్రి కృష్ణారెడ్డి, పడాల జగన్నాథ్ రెడ్డి, చిర్ల సూర్యనారాయణ రెడ్డి, పడాల రామచంద్రారెడ్డి, కర్రి నరేందర్ రెడ్డి, చిర్ల శ్రీనివాసరెడ్డి, డాక్టర్ నల్లిమిల్లి విజయరాజు, షేక్ మస్తాన్, ఎలమర్తి నరసింహమూర్తి, నరసాపురం డిపో డిఎంఈ శివప్రసాద్ పాల్గొన్నారు.

విజయనగరం కలెక్టర్ పుట్టినరోజు వేడుకలు

కాకినాడ, మేజర్ న్యూస్ : విజయనగరం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జన్మదినాన్ని పురస్కరించుకుని వృద్ధులకు పండ్లు, ఆహారం పంపిణీ చేశారు. ఆయన గతంలో కాకినాడ ఆర్డిఓగా సుదీర్ఘకాలం పనిచేశారు. ఆయన అభిమానుల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కరప మండలం నడకుదురు గ్రామంలోని జనావళి అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య ఆయన పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. వృద్ధులు ఆయనను ఆశీర్వదించారు. గతంలో ఆర్డిఓ హోదాలో ఆయన పలు దఫాలు ఈ ఆశ్రమాన్ని సందర్శించి వారికి పలు సేవలు చేసేవారు.

వారి ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ చిన్నపాపరావు, బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు డి.సాంబశివరావు, చాగంటిపాటి వీరవెంకట సత్యనారాయణ, పెద్దింటి గోపాలకృష్ణ, విలపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో సష్టలపై విద్యార్థులకు అవగాహన

ఏలూరు,మేజర్ న్యూస్: పొగాకు, మత్తు పదార్థాలు,మద్యం వినియోగం వలన నష్టాలపై అవగాహనా కార్యక్రమం ఆరోగ్యం,కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు స్థానిక కోటదిబ్బ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరింగింది. ఏలూరు జిల్లా ఆరోగ్యం, వైద్యం,కుటుంబ సంక్షేమ శాఖ సమన్వయంతో,పొగాకు,మాదక ద్రవ్యాలు, ,మద్యం వినియోగించడం వలన ఏర్పడు దుష్పరిణామాల గురించి విద్యార్థులలో అవగాహన ఏర్పరచడానికి ఒక ప్రత్యేక కార్యక్రమమును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య వక్తలుగా ఏలూరు జిల్లా జనరల్ ఆసుపత్రి నందు మత్తు, మాదక ద్రవ్యాల డీ–అడిక్షన్ సెంటర్ నుండి కెసిహెచ్.వీర్రాజు,ఎన్టిసిపి సైకాలజిస్ట్, కె.విజయ, కౌన్సిలర్, డీ–అడిక్షన్ సెంటర్ వెంకట్, డిసి మొబిలైజేర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ ,డా. జి.గిరిబాబు, సైకాలజిస్ట్ వీర్రాజు,ఎన్ఎస్ఎస్ పిఓ,జువాలజీ అధ్యాపకులు డా.ఎం.విజయ కుమార్, ఇతర అధ్యాపకులు ఎం.కృష్ణ చైతన్య,టి.వి.స్. పద్మావతి, టి.వి.దుర్గా ప్రసాద్,డా.పి.ఆర్.కావ్యశ్రీ తదితర అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డుపై భారీ గుంత.. జర చూడండి సారు..

– ఇప్పటికే ముగ్గురికి ప్రమాదం గాయాలు

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం తీపర్రు సెంటర్లో నిడదవోలు నరసాపురం రహ దారి పై భారీ గుంత ఏర్పడి ంది. రోడ్డు ఉపరితలం నుండి లోపలకు సుమారు మూడు అడుగులు మేర గుంత ఏర్పడటంతో వాహనదారులు ఎక్కడ ప్రమాదాలకు గురి అవుతారో అని అటుగా వెళుతున్న వాహనదారులు సదరు గుంతలో కర్రలు చెట్టుకొమ్మలు ఉంచి వాహనదారులను అలర్ట్ చేస్తున్నారు. ఇప్పటికే ముగ్గురు మోటార్ సైకిల్ లిస్టులు ఒక ఆటో ఈ గొయ్యి బారిన పడి ప్రమాదం జరిగినట్లు ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలియజేస్తు న్నారు. విపరీతమైన రద్దీ ఉండే ఈ రహదారిపై రాత్రి సమయాల్లో ఏదైనా జరగకూడనిది జరుగుతే బాధ్యత ఎవరిది అని వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు గుంతకు మరమ్మత్తులు చేయించవలసిందిగా కోరుతున్నారు.

దాత సహాయంతో సత్యదేవుని ధ్వజస్తంభానికి బంగారు తాపడం

అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో 22వ తేదీన నూతన ధ్వజస్తంభం ప్రతిష్ట గావించారు.ప్రతిష్ట గావించిన నూతన ధ్వజస్తంభానికి రాగి రేకులపై బంగారు పూత పూయించిన కవచాలను గురువారం ధ్వజ స్తం భానికి వివిధ రకముల పుష్పములతో అలంకరించారు. ముందుగా 300 కిలోలు రాగితో తయారుచేసిన కవచాలకు 1800 గ్రాములు బంగారంతో పూత పూయించడం జరిగింది. దాదాపు కోటిన్నరతో నెల్లూరుకు చెందిన దాత సహకారంతో ధ్వజస్తంభం స్వర్ణకాంతులతో దగదగా మెరిసిపోతుంది. మొదటి శ్రావణ శుక్రవారం ఉదయం 9:30 నిమిషాలకు నూతన ధ్వజస్తంభానికి వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితులు, విగ్నేశ్వర పూజ, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి, దాత కూడా ప్రత్యేక పూజలు నిర్వ హించారు. తదనంతరం 10:20 నిమిషాలకు కొబ్బరికాయ కొట్టి ప్రదక్షిణలు గావించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆల య ప్రధాన అర్చకుడు, అర్చకులు, భక్తులు, దేవ స్థానం ఇంచార్జ్ ఈ వో రమేష్ బాబు, ఆలయ ఏఈవో వెంకట కృష్ణా రావు, పిఆర్ఓ విభాగంగణపతి, ,దేవస్థానంఅధికారులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్డీఓకి వినతి

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, వడ్లమూరు రోడ్డులో ఉన్న అపెక్స్ రొయ్యల పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని సిఐ టియు డిమాండ్ చేసింది. శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తున్న మహిళా కార్మికుల తరపున మద్దతు తెలుపుతూ గేటు ముందు నిరసన తెలియజేసి కార్మికుల సమస్యలపై తక్షణం స్పందించాలని పెద్దాపురం ఆర్డీఓ జె.సీతారామారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డి.క్రాంతికుమార్ మాట్లాడుతూ పరిశ్రమలలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు రూ.333/– లు వేతనం ఇస్తున్నారని, మహిళా కార్మికులు రూ.400 పెంచాలని కోరతున్నారని తెలిపారు. అధికారులు వచ్చినపుడు పరిశీలనలో రోజుకు రూ.600/– వేతనం ఇస్తున్నట్లు, గుడ్లు, పాలు ఇస్తున్నట్లు యాజమాన్యం చెబుతుందని, ఇది నిజం కాదని, కనీస వేతనం రూ.600 ఇవ్వాలని, వారు డిమాండ్ చేశారు.

పనిగంటలు అదనంగా చేస్తే దానికి డబ్బులు ఇవ్వకుండా సెలవుల పేరుతో కట్ చేస్తున్నారని, పి.ఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని వారు డిమాండ్ చేసారు. కార్మికుల సమస్యలు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

వాతంగిలో ఫ్యామిలీ వైద్యం

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని వాతంగి గ్రామంలో ఫ్యామిలీ వైద్య చికిత్సలు శుక్రవారం అందజేశారు. జడ్డంగి పీహెచ్సీ వైద్యాధికారి యామిని ప్రియా 66 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

సీజనల్ వ్యాధులు ప్రబలు తున్న తరుణంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీరు తాగాలి అన్నారు.. ప్రతి ఒక్కరు షుగర్ టెస్ట్లు, బ్లడ్ టెస్ట్లు చేయించు కోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం లీలావతి, ఎంఎల్ హెచ్ పి లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ శామ్యూల్, 104 డీఈఓ శ్రీనివాస్, పైలెట్ కనకరాజు, ఆశా వర్కర్ చంద్రకళ వైద్య సేవలు అందించారు.